ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



WANTED REPORTERS

విలేకరులు కావలెను

RNI NO T/TG/2024/1093

Cell: 7013794396


అతితక్కువ కాలంలో 65వేలకు పైగా రీడర్ల మనసు దోచుకున్న ఇయ్యాల్టి న్యూస్ లోకల్ 2 గ్లోబల్ ... ఈ పేపర్ డైలీ పత్రికలో పని చేయుటకు తెలంగాణ వ్యాప్తంగా విలేకరులు కావలెను. కనీస విద్యార్హత కలిగి జర్నలిజంపె ఆసక్తి, తెలుగులో టైప్ చేయగలవారై ఉండాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలతో పాటు అన్ని మండలాల వారిగా విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి.

OFFICE ADDRESS
RRR MEDIA, PATELNGAR, AMBARPET, HYD-500013
email id.ramannews9@gmail.com





తొలి రోజు ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష.. పలువురు పరీక్షకు దూరం! కారణం ఇదే.. 2లో



నో రొమాన్స్... జంటలకు క్యాబ్ డ్రైవర్ గమ్మత్తైన కండిషన్..! 2లో



నలుగురు భార్యలు, ఇద్దరు గర్ల్‌ఫ్రెండ్స్.. కొత్త రికార్డు కోసం ట్రై చేస్తోన్న ఒక్క మగాడు 3లో



భారత్ ఈ ప్రపంచానికి ఆశాకిరణంలా కనిపిస్తోంది.. ప్రధాని మోదీ 3లో



# పోలీసులకు సీఎం రేవంత్ గుడ్‌న్యూస్..

## వీర మరణం పొందిన కుటుంబాలకు కోటి పరిహారం

## ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 21:పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. విధుల్లో వీర మరణం పొందిన పోలీస్ కుటుంబాలకు ఇకపై రూ.కోటి నష్ట పరిహారం ఇస్తామని తెలిపారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ కోటి రూపాయలు అందజేస్తామన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ ఇన్స్పెక్టర్ లకు కోటి 25 లక్షలు, డీఎస్పీ అడిషనల్ ఎస్పీ, ఎస్పీ లకు కోటి 50 లక్షలు, ఐపీఎస్ కుటుంబాలకు 2 కోట్లు, శాశ్వతంగా అంగవైకల్యం పొందిన కుటుంబాలకు ర్యాక్ అధికారులను బట్టి వారికి 50 లక్షల నష్ట పరిహారం చెల్లిస్తామని తెలిపారు. చనిపోయిన కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పిస్తామన్నారు. పోలీసులు సమాజానికి రోల్ మోడల్స్ అన్నారు. పోలీసులు ఎవరు ఎదుట చేయి చాపకూడదన్నారు. హుందాగా గౌరవంగా బతుకుదామన్నారు. పోలీస్ శాఖను ప్రతిపక్షాలు గమనిస్తుంటాయన్నారు. క్రిమినల్స్ తో పోలీసులు ఫ్రెండ్లీ గా ఉండడం కాదన్నారు. బాధితులతో ఫ్రెండ్లీ గా ఉండాలి.. క్రిమినల్స్ విషయం లో పోలీసులు కఠినంగా వ్యవహారించాలన్నారు. పోలీస్ సమస్యలు ఏమున్నా నా దగ్గరికి తీసుకువస్తే నేను పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గ్రేహౌండ్ అది ప్రవీణ్ జూనియర్ కమాండర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి ప్రభుత్వం అండగా వుంటుందని తెలిపారు.

డీజీపీ జితేందర్ మట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది మొత్తం 214 మంది పోలీసులు అమరులు అయ్యారని తెలిపారు. తెలంగాణ రాష్టం నుండి 1 పోలీస్ అధికారి ప్రాణాలు కోల్పోయారన్నారు. అదే ప్రవీణ్ అనే కానిస్టేబుల్ అమరుడు అయ్యాడని తెలిపారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహా సహకారాలు అందించిందని తెలిపారు. తెలంగాణ పోలీస్ శాఖ శాంతి భద్రతల విషయం లో ఎక్కడ రాజీ పడడం లేదన్నారు. సైబర్ సెక్యూరిటీ వింగ్ ఏర్పాటు వాటికి కావాల్సి సౌకర్యాలు అన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలిపారు. సైబర్ నేరాలను అరికట్టడం లో తెలంగాణ పోలీస్ శాఖ ముందు వరుసలో ఉందని తెలిపారు.



## యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనం..

### శంకుస్థాపన చేసిన సీఎం

ఇయ్యాల్టి న్యూస్, రంగారెడ్డి, అక్టోబర్ 21:రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలోని మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... అంత ర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు ఇక్కడ విద్యను అందించనున్నారని తెలిపారు. పోలీసుల సంక్షేమం కోసం ఆలోచించించేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలోనే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తామని అక్టోబర్ 19న సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ సర్కార్ అక్టోబర్ 21న సాయంత్రం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేస్తూ జీవో జారీ చేశామని తెలిపారు. వచ్చే అకాడమిక్ ఇయర్ పోలీసు పిల్లల కోసం స్కూల్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు.

## మల్లన్న అంటే అట్లుంటది మరి... మనవరాలి పెళ్లి సంగీత్ లో పొలిటికల్ టిల్లూ డ్యాన్స్ ..?



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 21: మాజీ మంత్రి మల్లారెడ్డి మరోసారి వార్తలోకి నిలిచాడు. ఈ సారి డాన్స్‌తో అదరగొట్టారు. 75 ఏళ్ల వయసులో ఆయన స్టేజ్‌పై బ్రేక్ డాన్స్ వేసి ఆహా అనిపించారు. మల్లారెడ్డి మనవరాలు, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కూతురు వివాహం ఈనెల 27న జరగనుంది. అందులో భాగంగానే వివాహానికి ముందు జరిగే కార్యక్రమాలు అవుతున్నాయి. ఆదివారం రాత్రి సంగీత్ కార్యక్రమం జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాత్రి జరిగిన సంగీత్ కార్యక్రమంలో మల్లారెడ్డి స్పెషల్ అప్పీరెన్స్ ఇచ్చారు. మంచి కాస్ట్యూమ్‌తో, మనవళ్లను పక్కన పెట్టుకొని కొరియోగ్రాఫర్లతో కలిసి స్టెప్పులు వేశారు. ఇందుకోసం మాజీ మంత్రి మల్లారెడ్డి గత వారం రోజులుగా కొరియోగ్రాఫర్ల దగ్గర ట్రైనింగ్ కూడా తీసుకున్నారు. గతంలోనూ మల్లారెడ్డి అనేకసార్లు డాన్స్ చేసిన.. ఇది మాత్రం సినిమా స్టైల్‌లో వెరైటీగా కనిపిస్తుంది. సంగీత్ ఫంక్షన్లు కచ్చితంగా ఆయన డాన్స్ చేయాల్సిందే బంధువులంతా పట్టుపట్టారు. ప్రస్తుతం మల్లారెడ్డి డ్యాన్స్ చేస్తున్న ఓ వీడియో నెటింట్లో చక్కర్లు కొడుతుంది




## ప్రజలపై విద్యుత్ చార్జీల భారం మోపడం సరికాదు

### కేటీఆర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 21:విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయం రాష్ట్ర అభివృద్ధికి గొడ్డలి పెట్టు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. కరెంట్ చార్జీల పెంపు ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా చార్జీల పెంపుతో ఎంఎస్ఎమ్ఈ రంగం కుదేలయ్యే పరిస్థితి తలెత్తే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ప్రజలకు విద్యుత్ భారం మోపడం సరికాదని పేర్కొన్నారు. చార్జీల పెంపు ప్రతిపాదనను విరమించుకోవాలని ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరి కమిషన్‌ను కోరామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రం నుంచి పరిశ్రమలు వెళ్లిపోతున్న పరిస్థితి నెలకొందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్‌ను ఒక వ్యాపార వస్తువుగా మాత్రమే చూస్తుందని ఆరోపించారు. 300 యూనిట్లు దాటితే ప్రజలు భయపడే పరిస్థితులు వచ్చాయని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఫాక్స్‌కాన్ పరిశ్రమ విస్తరణపై ఇంకా ఎలాంటి క్లారిటీ రాలేదని అన్నారు. రైతుల మోటర్లకు మీటర్లు పెట్టాలనే ఆలోచనను వ్యతిరేకిస్తున్నారో.. లేదో ప్రభుత్వం ఇప్పటి వరకు స్పష్టం చేయలేదని అన్నారు. విద్యుత్ కోతలపై రాష్ట్ర వ్యాప్తంగా అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయని ఆక్షేపించారు. టారిఫ్ పెంచుకోవాలని ప్రతిపాదనలు వచ్చినా ఆనాడు సీఎంగా ఉన్న కేసీఆర్ అందుకు ఒప్పుకోలేదని గుర్తు చేశారు. అదేవిధంగా పరిశ్రమలు అన్నింటినీ ఒకే కేటగిరి కింద పెట్టడం సరికాదని అన్నారు

## యాదాద్రిలో రీల్స్.. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు



ఇయ్యాల్టి న్యూస్, పటాన్ చెరు, అక్టోబర్ 21: బీఆర్ఎస్ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై పటాన్ చెరు పీఎస్?లో కేసు నమోదు అయ్యింది. యాదాద్రి ఆలయంలో రీల్స్ చేసిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై విశ్వ హిందు పరిషత్ (వీహెచ్?పీ) నేత సుభాష్ చంద్ర పోలీసులకు ఫిర్యాదు చేశారు. హిందువుల మనోభావాల దెబ్బతినేలా కౌశిక్ రెడ్డి వ్యవహారించారని.. ఈ మేరకు ఆయనపై చర్యలు తీసుకోవాలని పిటిషన్?లో కోరారు. సుభాష్ చంద్ర ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పటాన్ చెరు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, శేరిలింగపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతో వివాదం జరిగిన సమయంలోనూ కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైన విషయం తెలిసిందే. అప్పుడు పోలీసు విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలపై కేసు నమోదు కాగా.. తాజాగా యాదాద్రిలో రీల్స్ చేయడంతో కౌశిక్ రెడ్డిపై ఎఫ్ఐఆర్ ఫైల్ అయ్యింది.

కావాలనే ముత్యాలమ్మ గుడిపై దాడి చేశారు.. 2లో
ఎంపీ ఈటల హాట్ కామెంట్స్



మళ్లీ జేసీబీలకు పనిచెప్పిన హైడ్రా.. 2లో
కానీ... ఈ సారి రూట్ మార్చి...!



## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి భక్తులకు గుడ్‌న్యూస్..!

# త్వరలో పట్టాలెక్కనున్న ఎంఎంటీఎస్..!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 21:యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ కోట్లాది రూపాయలతో ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దారు. ఆలయ ఉద్ఘటన తర్వాత యాదగిరిగుట్టకు భక్తుల తాకిడి ఎక్కువైంది. యాదాద్రి లక్ష్మీనరసింహస్వామిని సాధారణ రోజుల్లో 30 వేలకు పైగా శని, ఆదివారం, సెలవు దినాల్లో 50 వేల మందికి పైగా భక్తులు దర్శించుకుంటున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు యాదగిరిగుట్టకు వస్తున్నారు. యాదగిరి గుట్టకు ట్రైన్ సౌకర్యం లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. చాలామంది భక్తులు ప్రజా రవాణా వ్యవస్థ ఆర్టీసీ, సొంత వాహనాల్లోనూ వస్తున్నారు. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ రైళ్లను నడపాలని భక్తులు కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. భక్తుల కోసం ఘట్‌కేసర్ వరకు ఉన్న ఎంఎంటీఎస్ సేవలను రాయగిరి రైల్వేస్టేషన్ వరకు విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రైల్వేలైన్ నిర్మాణానికి 2016లో ప్రణాళికలు సిద్ధం చేసినా పట్టాలెక్కలేదు. తాజాగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వంద శాతం కేంద్ర ప్రభుత్వం నిధులతో యాదాద్రి వరకు ఎంఎంటిఎస్ ట్రైన్ ను పొడిగిస్తామని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన టెండర్లు కూడా ఖరారు అయ్యాయి. సికింద్రాబాద్ నుంచి ఘట్‌కేసర్ వరకూ ఎంఎంటీఎస్ రెండో దశ కింద 21కిలోమీటర్ల రైల్వే లైను నిర్మిస్తున్నారు. ఘట్‌కేసర్ నుంచి యాదాద్రి (రాయగిరి) వరకూ మరో 33 కి.మీ. రెండో దశను పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఇందుకు 330 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని అంచనా వేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిధుల సమకూర్చే విషయంలో భేదాభిప్రాయాలు రావడంతో పొడిగింపు నిలిచిపోయింది. పెరిగిన ధరల దృష్ట్యా ప్రాజెక్టు వ్యయం ఇప్పుడు రూ.430 కోట్లకు చేరింది. రైల్వేశాఖ వంద శాతం నిధులతో రెండో దశ ఎంఎంటీఎస్ లైన్ పొడగింపును రైల్ వికాస్‌నిగమ్ లిమిటెడ్ (ఆర్‌వీఎన్‌ఎల్) ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు 2023లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ఈ సేవల విస్తరణపై అడుగు ముందుకు పడింది. ఘట్‌కేసర్ నుంచి యాదాద్రికి కొత్తగా మూడోలైన్ ఏర్పాటుచేయాల్సి ఉంది. ఇందుకు భూసేకరణకు నోటిఫికేషన్ జారీచేసింది. భూసేకరణ పూర్తి కాగానే రైల్‌వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌బీఎన్‌ల్) ద్వారా పనులు చేపట్టనున్నారు.



హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

మంగళవారం 22 అక్టోబరు 2024



## వరంగల్ నగరంలో వ్యాపారంగా మారిన వైద్యం




ఇయ్యాల్టి న్యూస్, హనుమకొండ, అక్టోబర్ 21: హనుమకొండ , వరంగల్ నగరాల్లో వైద్యం వ్యాపారంగా కొనసాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిశోర్ అన్నారు.సోమవారం 49వ డివిజన్, ప్రగతినగర్ లో ఆయన మాట్లాడుతూ.. నగరంలో పలువురు ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యం వైద్యాన్ని వ్యాపారంగా మార్చుకొని రోగులను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు .వైద్య వ్యాపారం కోసం ప్రత్యేకంగా పిఆర్వో లను ఏర్పాటు చేసుకొని గ్రామాలు, పట్టణాల నుండి రోగులను తీసుకువచ్చే ఆర్ఎంపి, పీఎంపిలకు 25 నుంచి 35 శాతం కమిషన్ ఇస్తూ దందా కొనసాగిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా ... డీఎంహెచ్ వో వెంటనే స్పందించి ప్రైవేటు ఆసుపత్రుల్లో జరుగుతున్న ఈ కమిషన్ దందా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో శివరాత్రి కరుణాకర్, రచపుడి యువన్, అరవింద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## కావాలనే ముత్యాలమ్మ గుడిపై దాడి చేశారు

### ఎంపీ ఈటల హాట్ కామెంట్స్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 21:సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంపై కావాలనే దాడి చేశారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. జరిగిన ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ.. సోమవారం ఆయన రాష్ట్ర బీజేపీ నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ముత్యాలమ్మ గుడి పై జరిగిన దాడిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇలాంటి ఘటనలకు పాల్పడేందుకు పలు టీమ్‌లు ఇప్పటికే రంగంలోకి దిగాయని ఆరోపించారు. నిందితులను కఠినంగా శిక్షించాలంటూ నిరసన తెలిపిన స్థానికులపై పోలీసులు దారుణంగా లాఠీచార్జ్ చేశారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముత్యాలమ్మ గుడి దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ దర్యాప్తు రాష్ట్ర ప్రభుత్వం వల్ల కాకపోతే కేసును ఎన్ఐఏకు అప్పగించాలని కామెంట్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత కొంతకాలంగా హిందూ ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మళ్లీ జేసీబీలకు పనిచెప్పిన హైడ్రా.. కానీ.. ఈ సారి రూట్ మార్చి..!




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 21:హైదరాబాద్ మహానగరంలో చెరువుల ఎఫ్?టీఎల్?లో నిర్మించిన అక్రమ కట్టడాల కూల్చివేతలపైనే కాకుండా వాటి శిథిలాల తొలగింపుపై కూడా హైడ్రా దృష్టి సారించింది. తొలుత నిజాంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రకుంట చెరువులో కూల్చివేసిన భవనాల వ్యర్థాల తొలగింపును చేపట్టిన హైడ్రా, పూర్తి స్థాయిలో అక్కడి శిథిలాలను తొలగించి ఆ చెరువునకు పునరుజ్జీవం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అందులో భాగంగా అక్కడి వ్యర్థాల్లో భవన నిర్మాణ యజమానులు వారికి అవసరమైన సామాగ్రిని తీసుకుపోగా, మిగిలిన శిథిలాలను జేసీబీల సహాయంతో లారీల్లో నగరం వెలుపలికి తరలిస్తోంది. ఎర్రకుంట ఎఫ్?టీఎల్?లో అక్రమంగా 5 అంతస్తుల్లో 3 భవనాలను నిర్మించారు. వాటిని గుర్తించిన హైడ్రా ఆగస్టు 14న కూల్చివేసింది. వ్యర్థాలను తొలగించని నిర్మాణదారుడికి నోటీసులిచ్చి ఎర్రకుంటలో గుట్టలుగా పడి ఉన్న వ్యర్థాలను తొలగించే పనులను ప్రారంభించింది. కాగా... ఎర్రకుంట చెరువులో హైడ్రా వ్యర్థాల తొలగింపుతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తొలి రోజు ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష..

### పలువురు పరీక్షకు దూరం! కారణం ఇదే



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 21: తెలంగాణలో తొలి రోజు నిర్వహించిన టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. తొలిరోజు పరీక్షకు మొత్తం 31,383 మంది అభ్యర్థులు హాజరయ్యారు. సోమవారం మధ్యాహ్నం (అక్టోబరు 21వ తేదీన) అర్హత పరీక్ష అయిన జనరల్ ఇంగ్లిష్ పేపర్ నిర్వహించారు. అక్టోబర్ 27వ తేదీ వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. ఒక్క నిమిషం నిబంధన అమలు చేయడంతో ఈ రోజు జరిగిన పరీక్షకు పలువురు అభ్యర్థులు దూరమయ్యారు. చాలా మంది ఆయా పరీక్ష కేంద్రాలకు ఆలస్యంగా రావడంతో గేట్లు మూసివేశారు. దీంతో వారంతా నిరాశతో వెనుదిరిగారు. మధ్యాహ్నం మధ్యాహ్నం 1.30 గంటల తరువాత కేంద్రంలోకి అనుమతించారు. 2 గంటల తర్వాత వచ్చిన పలువురు పరీక్షకు దూరమయ్యారు. సికింద్రాబాద్ పీజీ కళాశాలకు నిమిషం ఆలస్యం వచ్చిన అభ్యర్థిని పోలీసులు లోనికిపంపలేదు. దీంతో అతడు గోడదూకే ప్రయత్నం చేశాడు. అధికారులు గుర్తించి పోలీస్ స్టేషన్కు తరలించారు. కోఠి మహిళా కళాశాల పరీక్షా కేంద్రానికి 2 నిమిషాలు ఆలస్యంగా వచ్చిన ఓ యువతిని సైతం అధికారులు లోపలికి అనుమతించలేదు. మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష ప్రారంభమవగా.. సాయంత్రం 5 గంటల వరకు ఎలాంటి అవాంచిత సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరిగింది. పరీక్షలను వాయిదా వేయాలంటూ పలువురు ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అన్ని కేంద్రాల వద్ద బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ విధించారు. పరీక్ష గది, చీఫ్ సూపరింటెండెంట్, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలిస్తూ టీజీపీఎస్సీ కార్యాలయ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి పర్యవేక్షణ చేశారు. హైదరాబాద్ జిల్లాలో 5,613 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా.. వారిలో కేవలం 4,896 మంది మాత్రమే హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా 87.23 శాతం హాజరైనట్టు ఆర్డీఓ జైపాల్ రెడ్డి మీడియాకు తెలిపారు.

## మూసీకి సరికొత్త సోయగాలు.. సియోల్ పర్యటనలో పొంగులేటి కీలక వ్యాఖ్యలు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 21:దక్షిణ కొరియా సియోల్ నగరంలో చియోంగ్ గయే చేయన్ (హన్ నది)కి అక్కడి ప్రభుత్వం పునరుజ్జీవం కల్పించిన తరహాలోనే మూసీ నదిని ప్రక్షాళన చేసి సరికొత్త సోయగాలను, ప్రగతి ఫలాలను ప్రజలకు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. మూసీ నది పునరుజ్జీవ కార్యక్రమంలో భాగంగా 12 మందితో కూడిన ప్రత్యేక పరిశీలనా బృందం ఆదివారం నుంచి సియోల్‌లో పర్యటించింది.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో హన్ నదీ పరీవాహక ప్రాంతాలను సభ్యులు పరిశీలించారు. అక్కడ ఒకప్పుడు అత్యంత కాలుష్యంతో నిండి ప్రజలు జీవించలేని పరిస్థితుల నుంచి పునరుజ్జీవంతో ఏవిధంగా నూతన కళను సంతరించుకుందన్న విషయంపై సమగ్రంగా తెలుసుకున్నారు. హన్ నది పరీవాహక ప్రాంతాలలో బడుగులు, చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే కుటుంబాలు జీవనం సాగించేవారు. ప్రభుత్వం 2003 అక్టోబర్ 1న ఈ నదిని సంపూర్ణంగా , సుందరంగా తీర్చిదిద్దాలని ప్రతిపాదించింది. ఆమేరకు పనులకు శ్రీకారం చుట్టింది. ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించగా ప్రభుత్వం వారికి కొత్త జీవితం, జీవనం లభిస్తుందని ఒప్పించింది. ఫలితంగా కేవలం 2 ఏళ్లలో అంటే 2005 అక్టోబర్ 1 నాటికి ప్రాజెక్ట్ పూర్తయింది. దీంతో గతంలో ఎన్నడూ చూడని కొత్త సొగసులు చేకూరడమేగాక వ్యాపారాలు విస్తరించాయి. ప్రపంచమే విస్తుపోయేలా భారీ కట్టడాలు, సుందరీకరణతో పర్యాటకం పరుగులు తీసింది. దీంతో అప్పటి వరకు నదీతీరంలో కుళ్లు, బురద, అపారిశుధ్యంతో విలవిల్లాడిన నిర్వాసితులకు సరికొత్త లోకం ఆవిష్కృతమైంది. వారితోపాటు పర్యాటకులు కూడా వచ్చి సుందర, ఆహ్లాదకర వాతావరణాన్ని ఆస్వాదిస్తున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 21: పేద, మధ్యతరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక చేయూత అందిస్తోందని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ చెప్పారు. సోమవారం గోల్నాక క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబర్ పేట నియోజకవర్గం పలు ప్రాంతాలకు చెందిన 10 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 3లక్షల 47 వేల విలువగల చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యానికి గురై దవఖానల్లో చికిత్స పొందిన అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్థిక సాయం అందజేస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి తమ క్యాంపు కార్యాలయం సిబ్బంది సీఎం రిలీఫ్ ఫండ్ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ త్వరగా నిధులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## గ్రేటర్ కొత్త కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, అక్టోబర్ 21: జీహెచ్ఎంసీ కొత్త కమిషనర్ గా బాధ్యతలు తీసుకున్న ఇలంబరితిని సోమవారం ఆయన కార్యాలయంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కలిశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ఇద్దరూ చర్చించారు. అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయడంతో పాటు కొత్త అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

### మూసీపై పూటకో మాట..

## సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు కౌంటర్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 21: మూసీపై పూటకో మాట మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పలు సందర్భాల్లో.. పలు వేదికల్లో మూసీపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను హరీశ్‌రావు గుర్తు చేశారు. మూసీ పరివాహక అభివృద్ధి కోసం ఐదేండ్లలో రూ. లక్షా 50 వేల కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జులై 20వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సెప్టెంబర్ 6న సీఎం చేతుల మీదుగా విడుదల చేసిన 'తెలంగాణ గ్రోత్ స్టోరీ ద రోడ్ టు వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ' విజన్ డాక్యుమెంట్‌లోనూ.. రూ. లక్షా 50వేల కోట్లు అంటే సుమారు 18 బిలియన్ల డాలర్లతో ఐదేండ్లలో మూసీ రివర్ ఫ్రంట్ రీడెవలప్‌మెంట్ కొరకు ఖర్చు చేస్తున్నట్లుగా పేర్కొన్నారని హరీశ్‌రావు గుర్తు చేశారు. మొన్న ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ రూ. లక్షా 50 వేల కోట్లు ఎవరన్నారంటూ రేవంత్ ఆవేశంతో ఊగిపోయారు. పూటకో తీరుగా మాట్లాడుతున్న మిమ్మల్ని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుంది. బిడ్డ పుట్టక ముందే కుల్ల కుట్టినట్లు డీపీఆర్ లేకుండా రూ. లక్షా 50వేల కోట్లు ఖర్చవుతాయని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లుతుంది. మూసీ రిజువినేషన్ అండ్ రివర్ ఫ్రంట్ పేరుతో ప్రజాధనం లూటీ చేయాలనే మీ కుట్రలను బట్టబయలు చేస్తాం. మీ నిరంకుశ విధానాలను అడుగడుగునా ఎండగడతాం. తెలంగాణ ప్రజల తరుపున నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు హెచ్చరించారు.

## రైతు బంధు, జీఎస్టీ పై కేటీఆర్ ట్వీట్ వైరల్..




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 21: రైతు బంధు, జీఎస్టీ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా ప్రభుత్వం పై ఫైర్ అయ్యారు. నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలైనట్టుంది పరిస్థితి అని, తెలంగాణలో బుల్డోజర్ రాజ్ సంస్కృతిని తీసుకురావటంతో ఫలితాలు కూడా బుల్డోజర్ ఎకానమీ మాదిరిగా వస్తున్నాయ్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు కావాలా..? రాబందు కావాలా..? అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు బీఆర్ఎస్ ఇచ్చిన నినాదం గుర్తుందా..? రైతుబంధు ఎగిరిపోయింది..రాబందుల రెక్కల చప్పుడే మిగిలిందన్నారు. నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలైనట్టుంది పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఎకరానికి 15వేలు ఇస్తామని ఊదరగొట్టి..ఉన్న పదివేలు ఊడగొట్టారు..! పంట పెట్టుబడి ఎగ్గొట్టడం అంటే..అన్నదాత వెన్ను విరవడమే..! అన్నారు. రైతు ద్రోహి కాంగ్రెస్..చరిత్ర నిండా అనేక రుజువులు..ఇప్పుడు ఇంకొకటి ! అంటూ ట్వీటర్ వేదికగా మండిపడ్డారు.

## పవర్ కట్ పై ప్రభుత్వం ఫోకస్..

### అత్యవసర సేవలకు ప్రత్యేక వాహనాలు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 21: గ్రేటర్ హైదరాబాద్ లో పవర్ కట్ పై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇకపై విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రత్యేక వాహనాలను తీసుకువస్తుంది. ఈ వాహనాలను తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సోమవారం ప్రారంభించారు. గతంలో అత్యవసర విద్యుత్ సేవల పునరుద్ధరణకు ప్రత్యేక వాహనాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని రీతిలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందిచేందుకు అంబులెన్స్ తరహాలో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో విద్యుత్ సరఫరా లో ఎక్కడైనా అంతరాయం ఏర్పడితే వెను వెంటనే పునరుద్ధరించేందుకు సిద్దంగా ఉండాలని తెలిపారు. అంబులెన్స్ తరహాలో సీబీఐ (సెంట్రల్ బ్రేక్ డౌన్) విభాగాన్ని పటిష్టపరిచేందుకు అన్ని డివిజన్ లలో ప్రత్యేక వాహనాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామన్నారు. ఈ వాహనాలు 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వినియోగదారులు 1912 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేస్తే వెంటనే అత్యవసర సేవల సిబ్బంది అందుబాటులోకి వస్తారని తెలిపారు.

## పవన్ కల్యాణ్‌కు హైదరాబాద్ కోర్టు షాక్....

### వ్యక్తిగతంగా విచారణకు రావాలని నోటీసులు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 21: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు నోటీసులు జారీ చేసింది. తిరుమల లడ్డూలో కల్తీ విషయంలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని వేసిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఆ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చింది. దీనికోసం నవంబర్ 22న వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది. జనవరిలో అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం సమయంలో తిరుమల నుంచి పంపించిన లడ్డూల్లో జంతువుల కొవ్వు కలిసిన నెయ్యిని వాడారని పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై న్యాయవాది ఇమ్మనేని రామారావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. పవన్ కల్యాణ్ చేసిన ఈ ఆరోపణలతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అలాగే తిరుమల లడ్డూ కల్తీపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను సోషల్ మీడియా, యూట్యూబ్ నుంచి తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మరోసారి ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా గ్యాగ్ ఆర్డర్ ఇవ్వాలని కోరారు. న్యాయవాది ఇమ్మనేని రామారావు వేసిన పిటిషన్‌పై హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు సోమవారం నాడు విచారణ చేపట్టింది. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేసింది. ఇందుకోసం నవంబర్ 22న వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది. పవన్ కల్యాణ్‌తో పాటు తెలంగాణ సీఎస్ శాంతి కుమారికి కూడా హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు సమన్లు జారీ చేసినట్లు తెలుస్తోంది.

నేషనల్, ఇంటర్నేషనల్ , క్రైం, వైరల్ న్యూస్


ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

మంగళవారం 22 అక్టోబరు 2024




# అమ్మకాల ఒత్తిడి... నష్టాల్లో ముగిసిన మార్కెట్లు



ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, అక్టోబర్ 21:దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాన్ని నష్టాలతో ప్రారంభించాయి. సోమవారం ఉదయం లాభాల్లో ప్రారంభమయిన సూచీలు ఆ తర్వాత తీవ్ర ఒడిదుడుకులకు గురయ్యాయి. విదేశీ పెట్టుబడులు తరలిపోతుండటం, అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 73 పాయింట్లు నష్టపోయి 81,151కి పడిపోయింది. నిఫ్టీ 72 పాయింట్లు కోల్పోయి 24,781 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:హెచ్డీఎఫ్సీ బ్యాంక్ (2.83%), ఏషియన్ పెయింట్స్ (1.58%), మహీంద్రా అండ్ మహీంద్రా (0.91%), టెక్ మహీంద్రా (0.78%), రిలయన్స్ (0.76%). టాప్ లూజర్స్:కొటక్ బ్యాంక్ (-4.29%), బజాజ్ ఫిన్ సర్వ్ (-3.05%), ఇండస్ ఇండ్ బ్యాంక్ (-2.86%), అదానీ పోర్ట్స్ (-2.15%), అల్ట్రాటెక్ సిమెంట్ (-1.93%).

## నో రొమాన్స్... జంటలకు క్యాబ్ డ్రైవర్ గమ్మత్తైన కండిషన్..!





ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, అక్టోబర్ 21: గత వారం బెంగళూరు క్యాబ్ డ్రైవర్ తాలూకు ఆరు రూల్స్‌తో కూడిన ఒక బోర్డు నెట్టింట బాగా వైరల్ అయిన విషయం తెలిసిందే. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ రెడిట్‌లో పోస్టయిన ఆ బోర్డు సంచలనం సృష్టించింది. ఇప్పుడు ఇదే కోవలో హైదరాబాద్ క్యాబ్ డ్రైవర్ కు సంబంధించిన వార్నింగ్ నోట్ కూడా బాగా వైరల్ అవుతోంది. తన క్యాబ్ ఎక్కే ప్రయాణికులకు వార్నింగ్ ఇవ్వడం ఆ నోట్‌లో ఉంది. ముఖ్యంగా జంటలను ఉద్దేశించి దాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ నోట్‌లో డ్రైవర్... క్యాబ్ ఎక్కిన తర్వాత ప్రయాణికులు కుదురుగా కూర్చోవాలని, ఒకరికొకరు ఎడంగా ఉండాలని చెప్పడం మనం చూడొచ్చు. ప్రత్యేకంగా జంటలను ఉద్దేశించి అందులో సందేశం ఉంది. "వార్నింగ్... నో రొమాన్స్. ఇది క్యాబ్, మీ ప్రైవేట్ స్థలం కాదు. కాబట్టి దయచేసి దూరం పాటించండి. ప్రశాంతంగా ఉండండి" అని ఆ నోట్‌లో రాసి ఉంది. ఈ నోట్‌ను మొదట 'ఎక్స్' (ట్విట్టర్)లో వెంకటేశ్ అనే యూజర్ పోస్ట్ చేశారు. ఆ తర్వాత 'హాయ్ హైదరాబాద్' అనే ఎక్స్ ఖాతా ద్వారా మళ్లీ పోస్ట్ అయింది. ఇప్పుడిది నెట్టింట నవ్వులు పూయిస్తోంది. దీనిపై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. "క్యాబ్ ప్రయాణీకులకు నైతికపరంగా అవసరమైన సందేశం" అని ఒకరు కామెంట్ చేస్తే, మరొకరు "అరె.. వీటిని బెంగళూరు, ఢిల్లీలో చూశాను. హైదరాబాద్‌లో ఇంత త్వరగా ఊహించలేదు" అని వ్యాఖ్యానించారు.

## దారుణం...తండ్రి అప్పు కట్టలేదని కూతురిపై రేప్




ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 21: కర్ణాటక రాష్ట్రంలో దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. బెంగళూరులోని ఉత్తర తాలూకాలో అమానుష ఘటన జరిగింది. ఓ వ్యక్తి లోన్ చెల్లించలేదని అతని మైనర్ కుమార్తెపై వడ్డీ వ్యాపారి అత్యాచారానికి పాల్పడ్డాడు. మాదనాయకనహళ్లిలో ఆదివారం ఈ దారుణ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి నిందితుడిని తక్షణమే అరెస్టు చేశారు.ఇక, పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మేరకు రవి కుమార్ (39) దగ్గర బాలిక తండ్రి 70 వేల రూపాయల అప్పు తీసుకుని 30 వేల రూపాయలు తిరిగి చెల్లించాడు. మరో రూ.40 వేలు అసలుతో పాటు వడ్డీ చెల్లించాల్సి ఉండగా.. ఆ మొత్తం వసూలు చేసుకునేందుకు తరచూ రవికుమార్ బాలిక తండ్రి కోసం ఇంటికి వెళ్లేవాడు. ఈ నేపథ్యంలో ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో వెళ్లి అప్పు చెల్లించాలని బాలికపై బెదిరింపులకు దిగాడు.. ఆ తర్వాత మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. కాగా, మైనర్‌కు బలవంతంగా బుగ్గపై ముద్దు పెట్టి ఆ ఫొటోను నెట్టింట షేర్ చేస్తానని బాలిక తండ్రిని బెదిరించాడు. ఈ విషయాన్ని మైనర్ కుటుంబం పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేయడంతో అతనిపై కేసు ఫైల్ చేశారు.

## మురికి కాలువలో రూ.500 నోట్లు.. ఎగబడ్డ జనం



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 21:మురికి కాలువలో రూ.500 నోట్లు కొట్టుకొచ్చిన ఘటన మహారాష్ట్ర సాంగ్లీ జిల్లాలోని ఆట్పాడిలో చోటుచేసుకుంది. మురికి కాలువలోని మురికి నీళ్లలో రూ.500 నోట్లు కనిపించడంతో జనాలు తొలుత వాటిని నకిలీ నోట్లుగా భావించారు. కానీ అవి నిజమైన నోట్లే అని తెలిశాక జనం ఆ నోట్ల కోసం ఎగబడ్డారు. కాలువలోని మొత్తం చెత్తను తొలగించి మరీ రూ.500 నోట్ల కోసం వెతికారు. జనాలు వీలైనన్ని ఎక్కువ నోట్లను సేకరించడానికి మురికి నీటిలోకి దిగి ప్రయత్నించారు. ప్రజలు సుమారు రూ.2 నుంచి 2.5 లక్షల వరకు కరెన్సీని సేకరించినట్లు అంచనా వేయబడింది.కానీ ఆ డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయనే విషయం మిస్టరీగానే మిగిలిపోయింది. ఆ నోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో, ఎవరికి చెందినవో ఎవరికీ తెలియదు. ఇంత నగదు దొరకడంతో ఉత్కంఠ నెలకొంది.అన్ని నోట్లన్నీ అసలైనవే కావడం పౌరులను ఉలిక్కిపడేలా చేసింది. ఊహాగానాలు విస్తృతంగా ఉన్నాయి, కానీ ఇప్పటివరకు, ఎటువంటి సమాధానాలు వెలువడలేదు. సాంగ్లీ జిల్లాలోని ప్రజలే మాత్రమే కాకుండా ఈ విషయం గురించి వారు దీని గురించి చర్చించుకుంటున్నారు.

## రూ.500 లంచం ఇవ్వలేదని పాస్‌పోర్ట్ చించేసిన పోస్ట్‌మ్యాన్..



ఇయ్యాల్టి న్యూస్, క్రైం, అక్టోబర్ 21:ఓ వ్యక్తి రూ.500 లంచం ఇవ్వడానికి నిరాకరించడంతో ఒక పోస్ట్‌మ్యాన్ ఆ పౌరుడి పాస్‌పోర్ట్ పేజీని చించేశాడు. బాధితుడు పోస్ట్‌మాన్‌ను నిలదీస్తూ రికార్డ్ చేసిన వీడియో నెట్టింట తెగ వైరలవుతోంది. ప్రతి పోస్ట్‌కు పోస్ట్‌మాన్ రూ.100 డిమాండ్ చేస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. ఈ షాకింగ్ ఘటన ఉత్తరప్రదేశ్‌లో లక్నోలో చోటు చేసుకుంది. బాధిత వ్యక్తి పోస్ట్‌మ్యాన్‌పై అధికారికంగా ఫిర్యాదు చేశాడు. సంఘటన, అతని పాస్‌పోర్ట్‌కు జరిగిన నష్టాన్ని వివరించాడు. దీనిపై అధికారులు విచారణ ప్రారంభించి మరిన్ని ఆధారాలను సేకరించేందుకు పోస్టాఫీసులోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. పోస్టాఫీసులో జరిగిన ఈ ఘటన ప్రజాసేవల్లో అవినీతిపై తీవ్ర దుమారం రేపింది.

## ఉగ్రవాదంపై పోరులో దేశం ఏకమైంది: రాహుల్ గాంధీ




ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, అక్టోబర్ 21:జమ్మూకశ్మీర్‌లోని గందర్‌బల్‌లో ఉగ్రవాదులు పిరికిపంద చర్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. మెస్‌లో భోజనం చేస్తున్న కార్మికులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపారు. ఈ దాడిలో ఓ డాక్టర్‌తో సహా ఏడుగురు చనిపోయారు. ఈ ఉగ్రదాడిపై తాజాగా రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జమ్మూకశ్మీర్‌లోని గందర్‌బల్‌లో జరిగిన ఉగ్రదాడిలో వైద్యుడు, వలస కూలీలు సహా పలువురిని చంపడం చాలా పిరికి పని అని, క్షమించరాని నేరమని ఆయన అన్నారు. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, అలాగే క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.ఉగ్రవాదుల ఈ దుస్సాహసం జమ్మూకశ్మీర్‌లో జీవన విధానాన్ని, ప్రజల విశ్వాసాన్ని ఎప్పటికీ విచ్ఛిన్నం చేయదని రాహుల్ గాంధీ అన్నారు. ఉగ్రవాదంపై పోరులో దేశం మొత్తం ఏకమై ఉందని ఉద్ఘాటించారు.

## నలుగురు భార్యలు, ఇద్దరు గర్ల్‌ఫ్రెండ్స్.. కొత్త రికార్డు కోసం ట్రై చేస్తోన్న ఒక్క మగాడు..?




ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 21:చాలా మంది చిన్నకుటుంబం, సంతోషంగా జీవించాలని కోరుకుంటారు. కానీ, ఒక వ్యక్తి మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉన్నాడు. అతనికి నలుగురు భార్యలు ఉన్నప్పటికీ, అది అతనికి సంతృప్తి కలిగించలేదట. దీంతో అతను మరో ఇద్దరు గర్ల్‌ఫ్రెండ్స్‌ని కూడా మెయింటెన్ చేస్తున్నాడు. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. సదరు వ్యక్తి ఐదు పైసాల సంపాదించే పని కూడా చేయడట..! పైగా అతను ఏదో రికార్డు సృష్టించాలనుకుంటున్నాడు. అదేంటో పూర్తి వివరాల్లోకి వెళితే.. ఈ స్టోరీ జపాన్‌కు చెందిన 36 ఏళ్ల ర్యూతా వతనాబే అనే వ్యక్తికి సంబంధించినది. అతని జీవితం లక్ష్యం వింటే ముక్కున వేలేసుకుంటారు.. అతను కెరీయర్‌లో ఎవరూ ఊహించని వినూత్న లక్ష్యాన్ని పెట్టుకున్నాడు. ఇందుకోసం గత పదేళ్లగా అతడు ఏ ఉద్యోగమూ చేయడం లేదు. వీలైనంత మందిని పెళ్లి చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇప్పటివరకు అతడు నలుగురు అమ్మాయిల్ని పెళ్లి చేస్తున్నాడు. ఇద్దరు గర్ల్‌ఫ్రెండ్స్ కూడా ఉన్నారు. అంతేకాదు.. సదరు వ్యక్తి సొంత ఖర్చుల కోసం కావాల్సిన డబ్బు కోసం కూడా అతడు భార్యలు, గర్ల్‌ఫ్రెండ్స్‌పైనే ఆధారపడుతున్నాడు. వారి సంపాదనపైనే తనకు నచ్చిన జీవితాన్ని ఎంజాయ్ చేస్తున్నాడు. ఇకపోతే, తాను మొత్తం 54 మంది పిల్లలకు తండ్రిని కావాలని వతనాబే కోరుకుంటున్నాడు. ఇప్పటికే 10 మంది పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం ముగ్గురు భార్యలతో కలిసి నివసిస్తున్నాడు. హౌస్‌వైఫ్ మాదిరిగా 'హౌస్ హస్బెండ్' పాత్రను పోషిస్తున్నాడు. ఇంట్లో వంట చేయడం, ఇంటి పనులు చక్కబెట్టడం, పిల్లల్ని చూసుకోవడం వంటి పనులు చేస్తున్నాడు. అసాధారణ రీతిలో పెద్ద కుటుంబాన్ని ఏర్పాటు చేయాలని అతడు కలలు కంటున్నట్టు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. భార్యలు అందరూ వతనాబేను ఉమ్మడి భాగస్వామిగా భావిస్తున్నారని తెలిపింది. పెళ్లికి సంబంధించి ఎలాంటి లాంఛనప్రాయ నమోదు లేకుండానే కలిసి ఉంటున్నారని పేర్కొంది. కాగా వతనాబే ఇంటి ఖర్చులు నెలకు సుమారు 914,000 యెన్లు ( దాదాపు రూ.5 లక్షలు) అవుతుండగా అతని భార్యలు, గర్ల్‌ఫ్రెండ్స్ సమానంగా భరిస్తున్నారు. కాగా వతనాబేకి నాలుగవ భార్య కూడా ఉండేది. కానీ,అనూహ్యంగా ఆమె అతని నుండి విడిపోయారట.

## భారతీయ వరుడే కావాలి.. కండిషన్స్ అప్లై..రష్యన్ యువతి



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 21: ఒక రష్యన్ అమ్మాయి భారతీయ సంస్కృతిని ఎంతగానో ఇష్టపడింది. దీంతో ఆ యువతి ఇప్పుడు తన కోసం భారతీయ అబ్బాయిని వెతుకుతోంది. నెల్లీ అనే ఈ రష్యన్ అమ్మాయి వీడియో వైరల్ అవుతోంది. అందులో ఆమె భారతీయ వరుడి కోసం వెతుకుతున్నట్లు ప్రజలకు చెబుతోంది. అయితే ఇది విని భారతీయులు చలించిపోయారు. అయితే ఆ అమ్మాయి వీడియో పూర్తిగా చూసిన తర్వత ఇప్పుడప్పుడే ఏ అబ్బాయి దొరికడు అక్కా అంటూ కామెంట్ చేస్తున్నారు. నెల్లీ ఇన్‌స్టా ప్రొఫైల్ ప్రకారం ఆమె ఇప్పుడు దుబాయ్‌లో నివసిస్తున్నట్లు చూపిస్తుంది. అక్టోబర్ 18 న నెల్లీ ఒక వీడియో షేర్ చేసింది. అందులో ఆమె తాను పెళ్లి చేసుకోవాలనుకుంటున్నట్లు.. అయితే భారతీయ వరుడిని వెతుకుతున్నట్లు చెప్పింది. పెళ్లి కాని అబ్బాయిలు నెల్లీ వీడియోను చూసిన వెంటనే .. వారు దండలతో రెడీ అయ్యారు.. అయితే రష్యా అమ్మాయి షరతులు వినగానే ఒక్కసారిగా షాక్ అయ్యారు. వైరల్ అవుతున్న వీడియోలో నెల్లీ భారతీయ సంప్రదాయాన్ని ఇష్టపడుతున్నట్లు తెలుస్తోంది. ఆ రష్యన్ భామ తాను భారతీయ అబ్బాయి కోసం వెతుకుతున్నట్లు చెబుతోంది. అయితే తనకు కాబోయే భర్తకు కొన్ని క్వాలిటీస్ ఉండాలని చెప్పింది. ఆ షరత్తులు ఏమిటంటే.. నెల్లి చెప్పిన ప్రకారం అబ్బాయి ఎత్తు ఆరు అడుగుల కంటే ఎక్కువ ఉండాలి. అదే సమయంలో కళ్ళు ఆకుపచ్చగా ఉండాలి. సంగీత ప్రియులై ఉండాలి.. డ్యాన్స్ చేయడం కూడా బాగా తెలిసి ఉండాలి. అంతేకాదు ట్రావెలింగ్ జర్నీని ఎక్కువగా ఇష్టపడాలని పేర్కొంది.

## భారత్ ఈ ప్రపంచానికి ఆశాకిరణంలా కనిపిస్తోంది..ప్రధాని మోదీ



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 21: ప్రపంచ దేశాలు మొత్తం కరోనా, యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలతో ఇబ్బంది పడుతున్న వేళ కూడా మన దేశంలో 'భారత్ శతాబ్ది' గురించి ఆలోచిస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. అయితే, 'ది ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచానికి భారత్ ఆశాకిరణంలా కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. దేశం ప్రతి రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం ఇప్పటికే 125 రోజులు పూర్తి చేసుకొంది అని వెల్లడించారు. ఈ కాలంలో మా ప్రభుత్వ అనుభవాన్ని మీతో పంచుకుంటాను అని మోడీ తెలిపారు. ఇక, పేదలకు 3 కోట్ల కొత్త పక్కా గృహాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రధాని మోడీ తెలిపారు. రూ.9 లక్షల కోట్ల ఇన్ఫ్రా ప్రాజెక్టులపై పని స్టార్ట్ అయింది.. 15 వం దేభారత్ రైళ్లను ఇప్పటికే ప్రారంభించాం.. 8 కొత్త ఎయిర్ పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టాం.. యువతకు రూ.2 లక్షల కోట్ల ప్యాకేజీ ఇచ్చామన్నారు. అలాగే, రైతుల ఖాతాల్లో 21 వేల కోట్ల రూపాయలను బదిలీ చేశామని ఆయన వెల్లడించారు. ఇక, 70 ఏళ్లు దాటిన వృద్ధులకు ఉచిత వైద్యానికి ఏర్పాట్లు చేస్తున్నాం.. 5 లక్షల ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. స్టాక్‌మార్కెట్ సూచీల్లో దాదాపు 7 శాతం వృద్ధి నమోదు కాగా.. విదేశీ మారకద్రవ్యం 700 బిలియన్ డాలర్లను దాటేసిందన్నారు. నేను కేవలం 125 రోజుల్లో జరిగిందే చెప్తున్నాను అని నరేంద్ర మోదీ తెలిపారు.

## బ్రిటన్ రాజుకు ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో ఘోర అవమానం.. నువ్వు మాకు రాజువి కాదంటూ..



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, అక్టోబర్ 21:బ్రిటీష్ రాజు చార్లెస్ (మూడు) కు ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో ఘోర అవమానానికి గురయ్యాడు. బ్రిటన్ దేశ అధికారిక పాలకుడైన ఆయన సోమవారం పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించారు. అలా తన ప్రసంగాన్ని ముగించిన వెంటనే, స్థానిక ఆదిమ సెనేటర్ లిడియా థోర్ప్ రాచరికానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. "మా ప్రాంతాన్ని మాకు వెనక్కి ఇవ్వండి. మీరు మా నుండి దోచుకున్నదంతా తిరిగి ఇవ్వండి. ఇది మీ దేశం కాదు. నువ్వు మా రాజువి కాదు. యూరోపియన్ వలసదారులు స్థానిక ఆస్ట్రేలియన్లపై మారణహోమానికి పాల్పడ్డారు" అంటూ దాదాపు ఒక నిమిషం పాటు బిగ్గరగా అరిచింది.ఇకపోతే, 2022లో కూడా థోర్ ద్యార్పే ప్రమాణ స్వీకారం సమయంలో కూడా క్వీన్ ఎలిజబెత్ %××% కూడా వలస రాజ్యపాలకురాలంటూ అభివర్ణిస్తూ ప్రమాణ స్వీకారం చేశారు. అప్పుడు హౌస్ ప్రెసిడెంట్ సూ లిన్స్ ఆమెను సరిదిద్దారు. "సెనేటర్ థోర్ప్, మీరు అఫిడవిట్‌లో వ్రాసిన వాటిని మాత్రమే చదవాలి అంటూ పేర్కొన్నారు. నిజానికి భారతదేశం లాగే ఆస్ట్రేలియా కూడా చాలా సంవత్సరాలకు పైగా బ్రిటిష్ పరిపాలన ఉండేది. ఈ సమయంలో, వేలాది మంది ఆస్ట్రేలియన్ ఆదిమవాసులు చంపబడ్డారు. ఆ తర్వాత దేశం 1901లో అప్రకటిత స్వాతంత్ర్యాన్ని పొందింది. అయినప్పటికీ, పూర్తి స్థాయి గణతంత్రం పొందలేదు.

## భారత రాజ్యాంగ నిర్మాణంలో సెక్యులరిజం కూడా భాగమే: సుప్రీంకోర్టు



ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, అక్టోబర్ 21:భారత రాజ్యాంగం మౌళిక రూపకల్పనలో.. లౌకికవాదం అనే భావన కూడా ఉన్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. లౌకికవాదం, సామ్యవాదం పదాలను రాజ్యాంగ పీఠికలో చేర్చడాన్ని సవాల్ చేస్తూ రాజ్యసభ ఎంపీ సుబ్రమణియం స్వామి అత్యున్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా, సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం ఇవాళ ఆ కేసును విచారించింది. భారత రాజ్యాంగంలో సెక్యులరిజం అనేది భాగమైందే అని సుప్రీంకోర్టు తెలిపింది. రాజ్యాంగ పీఠికలో ఉన్న సోషలిస్టు, సెక్యులర్ పదాలను పాశ్చాత్య దేశాల కోణంలో చూడాల్సిన అవసరం లేదని ధర్మాసనం పేర్కొన్నది. 42వ సవరణ ద్వారా ఆ రెండు పదాలను రాజ్యాంగంలో చేర్చారు. అయితే భారతీయ కోణంలో ఆ పదాలకు అర్థాలు భిన్నంగా ఉన్నట్లు ధర్మాసనం తెలిపింది.సామ్యవాదం అంటే అందరికీ అవకాశం ఇవ్వడమే అని, సమానత్వం అన్న భావన ఉంటుందని, దీన్ని పాశ్చాత్య కాన్సెప్ట్‌గా భావించవద్దు అని, భిన్నమైన అర్థాలు ఉంటాయని, అలాగే సెక్యులరిజం అన్న పదం కూడా భిన్నమైందని కోర్టు పేర్కొన్నది. ఈ కేసును మళ్లీ నవంబర్‌లో విచారించనున్నట్లు సుప్రీం ధర్మాసనం తెలిపింది.

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

04


మంగళవారం 22 అక్టోబరు 2024


## చూసి ముర్వాలే

## అదిరిపోయిన ప్రభాస్ 'రాజా సాబ్' కొత్త పోస్టర్

### గళ్ళ కోటు, నల్ల ప్యాంటు.. టీ షర్ట్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 21: పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రాలలో ఒకటి రాజా సాబ్. భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు.అక్టోబర్ 23న రెబల్ స్టార్ ప్రభాస్ బర్త్‌డే కానుకగా రాజా సాబ్ నుంచి క్రేజీ అప్‌డేట్ ఉండబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రభాస్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో ప్రభాస్ గళ్ళ కోటు, నల్ల ప్యాంటు.. లోపల టీ షర్ట్‌తో అదిరిపోయాడు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్?పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.






## క్లోజప్ లుక్‌లో అందాల విందు.. లైగర్ పిల్ల నెక్స్ట్ లెవల్ గ్లామర్ షో

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 21: హీరోయిన్ అనన్య పాండే లేటెస్ట్ ఫోటోలతో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంటారు. తాజాగా బజార్ ఇండియా మ్యాగజైన్ అవార్డ్స్ ఫంక్షన్‌లో జరిపిన ఫోటోషూట్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నది. ట్రెండ్ అవుతున్న అందాల భామ ఫోటోలపై మీరు ఓ లుక్కేయండి.



## చెమటలు పట్టిస్తోన్న బేబమ్మ.. బ్లాక్ శారీలో మైండ్ బ్లాంక్ చేస్తూ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 21: టాలీవుడ్ బ్యూటీ కృతి శెట్టి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ అమ్మడు తరుచు తన ఫొటోలను సోషల్ మీడియాల్లో పోస్ట్ చేస్తూ తన ఫ్యాన్స్ ను పలుకరిస్తారు. తాజాగా టాలీవుడ్ బ్యూటీ కృతి శెట్టి బ్లాక్ శారీ కట్టుకున్న ఫోటోలను తన ఇన్ స్టాగ్రామ్ లోకి చేసింది. ప్రస్తుతం ఆ ఫోటోలు నెట్టింట్లో తెగ వైరల్ అవుతున్నాయి.



## పెళ్లి పనులు షురూ.. గోధుమ రాయి, పసుపు దంచడం.. ఫొటోలు వైరల్..



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 21: అక్కినేని ఇంటికి కోడలు కాబోతున్న శోభిత ధూళిపాళ పెళ్లి పనులు మొదలుపెట్టారు. తాజాగా శోభిత పెళ్లికి సంబంధించిన గోధుమ రాయి, పసుపు దంచటం ఫంక్షన్ వైజాగ్‌లోని తన ఇంట్లో గ్రాండ్‌గా జరిగింది. పసుపు కొట్టే కార్యక్రమంలో ట్రెడీషనల్ లుక్?తో ఆరెంజ్, గ్రీన్ అంచు శారీలో పసుపు దంచుతూ.. శోభితా కనిపించింది. ఈ ఫోటోల్లో అందంగా నవ్వేస్తూ.. సంతోషంగా కనిపించింది హీరోయిన్. శోభిత ఫ్యామిలీ, బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శోభిత ఈ ఫోటోలను షేర్ చేసి.. గోధుమ రాయి, పసుపు దంచడం.. పనులు మొదలయ్యాయి అని పోస్ట్ చేసింది. దీంతో ఈ ఫొటోలు వైరల్‌గా మారాయి.పసుపు కొట్టారు అంటే పెళ్లి పనులు మొదలయినట్టే దీంతో త్వరలోనే శోభిత - నాగచైతన్య పెళ్లి ఉండబోతుంది అని తెలుస్తుంది. ఆగస్టు 8న అక్కినేని నాగచైతన్యతో ఆమె నిశ్చితార్థం జరిగింది. అయితే నాగ చైతన్య, శోభిత ధూళిపాళ ఎప్పుడు పెళ్లి చేసుకుంటారా అని అందరూ ఎదురుచూస్తున్నారు.

## నాభి అందాలు..వేదిక వయ్యారాలు..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 21: హీరోయిన్ వేదిక తాజాగా ఇలా మోడ్రన్ బ్లాక్ డ్రెస్ లో వయ్యారంగా తన నాభి అందాలతో అలరిస్తుంది.



## చీరకట్టులో.. క్యూట్ హెయిర్ స్టైల్‌తో.. అనసూయ ఫొటోలు వైరల్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, అక్టోబర్ 21: యాంకర్, నటి అనసూయ తాజాగా ఓ సినిమా ఈవెంట్లో ఇలా చీరకట్టులో క్యూట్ హెయిర్ స్టైల్ తో పాల్గొని అలరించింది.


PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
**RNI NO. T/TG/2024/ 1093** ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.